బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

# దైవాస్తికత

# DAIVAASTHIKATHA

రచయిత :

సయ్యద్ అబ్దుల్ హకీం, ఎం.ఎ.

**Syed abdul Hakeem,** M.A.

అనువాదం :

అబ్దుల్ బాసిత్ ఉమరీ, ఎం.ఓ.ఎల్.

**Abdul Basith Oomery,** M.O.L

ప్రచురణకర్త :

ఉమ్మె ముహమ్మద్

దోహా - ఖతర్

# దైవాస్తికత
# DAIVAASTHIKATHA

ముద్రణ : ద్వితీయం
ప్రతులు : 1000

క్రీ. శ. 1994, అక్టోబర్
హి.శ. 1415, జుమాదల్ ఊలా

వెల : ఉచితం

లేజర్ టైప్‌సెట్టింగ్ :
మోహన్ ఎంటర్ ప్రైజెస్
నారాయణగూడ, హైదరాబాద్-29

ముద్రణ :

దోహా ఖతర్ వాస్తవ్యురాలైన
పుణ్యవనిత ఉమ్మె ముహమ్మద్
తన స్వయం పుణ్యార్థం ఈ
పుస్తకాన్ని తెలుగులో ప్రచురించి
పాఠకులకు ఉచితంగా పంచి
పెట్టమని కోరినారు.

అల్లాహ్ ఆమె సత్కార్యాలను
స్వీకరించు గాక! ఆమీన్

بسم الله الرحمن الرحيم

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

# తొలిపలుకు

ఒకనాడొక నాస్తికుడు ఇమాం షాఫీ గారినిలా ప్రశ్నించాడు దేవుడున్నాడని నిరూపించటానికి మీ వద్ద ఏదైన నిదర్శనం ఉన్నదా? ఆయనిలా సమాధానమిచ్చారు: బొంతపండు యొక్క రుచికూడా ఒక్కటే రంగుకూడా ఒక్కటే స్వభావం కూడా ఒక్కటే కానీ దాన్ని పట్టుపురుగు తింటే పట్టువస్తుంది, తేనెటీగ తింటే తేనే వస్తుంది. మేక తింటే పాలు లభిస్తాయి లేడి తింటే కస్తూరి లభిస్తుంది. ఈ విధంగా ఒక్క బొంతపండు నుండి ఇన్ని వివిధ వస్తువులు ఎవరు సృష్టించగలరు. ఈ కార్యం చేయటం ఒక్క అల్లాహ్‌కే సాధ్యం ఖుర్ఆన్ అత్యంత యదార్థం పేర్కొంది. అత్యంత గొప్ప సృష్టికర్తయైన అల్లాహ్ శుభకరుడు.

కాస్త ఆలోచించండి : విశ్వాసులు ( ముస్లిం) అల్లాహ్ యొక్క ఉనికిపై విశ్వాసముంచుతారు. అల్లాహ్‌ను నిరాకరించు నాస్తికుల అభిప్రాయాలద్వారా కూడా అల్లాహ్ ఉనికి ఋజువవుతుంది. ఎందుకంటే నాస్తికులు వాస్తవ ఉనికి గల దేవుడైన అల్లాహ్ యొక్క ఉనికిని నిరాకరిస్తారు.

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో సర్వమానవాళిని పలుమార్లు సవాలు చేసెను. కానీ ఈ లోకంలో ఆ సవాలు నెదుర్కొనే ధైర్యం యెవరికీ లేదు. ఆ సవాలుకు యెవరు ఎదురు పలుకలేక పోయారు. అల్లాహ్ చేసిన సవాలు యేమిటంటే ఎవరైతే ఖుర్ఆన్ అల్లాహ్ యొక్క గ్రంథం కాదని. స్వయం కల్పితమని

భావిస్తారో వారు ఖుర్ఆన్‌లోని ఒక్క వాక్యం వంటి వాక్యం కల్పించి తీసుకురావాలి. కానీ సర్వరాసుల్లో ఎవరైనా సరే ఆ పనిచేయలేరు, చేయజాలరు. అలాగే అల్లాహ్ సర్వ సృష్టిరాశులకు చేసిన సవాలు యేమిటంటే వారందరూ కలసి ఒక్క చిన్న ఈగను సృష్టించి చూపాలి కానీ ఆపని కూడా ఎవరూ చేయలేకపోయారు. చేయలేరు కూడా.

మానవుడు విజ్ఞాన పరంగా గొప్ప అభివృద్ధి సాధించాడు నక్షత్రాలకు మెట్లు వేయుచున్నాడు, వాయువును వాతావరణాన్ని శూన్య ప్రాంతాన్ని తన వశంలో చేసుకొనుచున్నాడు. సముద్ర గర్భంలో చేపవలె ఈదుచున్నాడు. వార్తా ప్రసారాలకై అత్యంత వేగపరికరాలు కనుగొని భూ పరిసరాలన్నింటిని కలిపి వేసాడు. ఈ విధంగా పూర్తి ప్రపంచమంతా ఒకే ప్రాంతం అనిపిస్తుంది. కానీ ఇంతగొప్ప అభివృద్ధిని సాధించికూడా మానవుడు ఒక్క చిన్న ఈగనైన సృష్టించ లేదు. సృష్టింపజాలడు.

ప్రముఖ విద్యావేత్త గౌరవనీయులైన సయ్యద్ అబ్దుల్ హకీంగారు గ్రాంధిక గ్రహణ నిదర్శనాలద్వారా అతి సుందరంగా జ్ఞానపూరిత పరిశోధానరూపంలో అల్లాహ్‌యే వాస్తవ సృష్టికర్తయని నిరూపించారు. ఆయన ప్రముఖ ఉపన్యాసకులే కాక గొప్ప పరిశోధకులు కూడాను. న్యాయపూరిత అభిప్రాయమేమిటంటే నాస్తికులు పక్షపాతవైఖరి విడనాడి ఈ చిరు పుస్తకాన్ని చదివితే అల్లాహ్ యొక్క ఉనికిని ఒప్పుకొనక తప్పదు. ముస్లింలు ఈ పుస్తకాన్ని చదివి తమ విశ్వాసంలో ధృడత్వం మరియు క్రొత్తదనం పొందగలరు.

– బషీర్ అన్సారీ

"అల్ ఇస్లాం" పత్రికా సంపాదకులు

# విశ్వాస సారం

## నాస్తికత-మానవ సమాజంపై దాని తప్పుడు ప్రభావాలు

మానవ జీవితాన్ని సమస్యలు, చిక్కులనుండి రక్షించి పరిశుద్ధ ప్రశాంత జీవనమార్గం చూపాలని గొప్పలు చెప్పుకొనే తత్వశాస్త్రవాదులు చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి. సమస్యల పరిష్కారానికై వారు చేసిన ప్రయత్నాలు యుక్తుల వల్ల సత్ఫలితానికి బదులు మరిన్ని చిక్కు సమస్యలు ఎదురయ్యాయి. ఉన్నవాటికంటే అనేక రెట్లు ఎక్కువ సంకటాలు ఏర్పడ్డాయి. వారి అపజయాలకు వైఫల్యాలకు కారణమేమిటంటే వారు నాస్తికతను ఆధారంగా చేసుకుని ప్రయత్నించారు. ఈ దృక్పధమే సర్వవినాశాలకు, దుష్కార్యాలకు మూలం. అసలు వాస్తవ విషయమేమిటంటే సర్వమానవాళిని ప్రస్తుత అరాజక భావాలు, సాంఘిక వైకల్యం, నీచబుద్ధి మొదలగు వాటి బారినుండి విముక్తి కలిగించాలనుకుంటే మొట్టమొదట ప్రసుత్త నాగరికతకు ఆధారాలుగా పరిగణింపబడుతున్న నాస్తికతా, దైవ తిరస్కారాలను సంపూర్ణంగా నిర్మూలించాలి.

మానవుడు తన ఉనికి యొక్క కారణం మరియు తత్వాన్ని మరచి తన, వాస్తవ సృష్టికర్తయైన అల్లాహ్ ఆదేశాలను ఉల్లంఘించి గడిపే ప్రతిజీవితం అజ్ఞాన కాలపు అంధకార జీవితమని ఇస్లాం పేర్కొంటుంది. ఎందుకంటే అటువంటి జీవితం వినాశానానికే దారితీస్తుంది. కావున ప్రస్తుత నాస్తిక నాగరికత అజ్ఞాన కాలపు జీవితాంకంటే మరింత ఎక్కువ దిగజారి వుంది. ప్రస్తుత కాలమైన సరే ప్రాచీన కాలమైనా సరే ఇస్లాం దృక్పధమేమిటంటే మానవ

జీవితాన్ని సహజ సిద్ధ మార్గాలనుండి తప్పించి, పనికిమాలిన తప్పుడు దారులు పట్టించే ప్రయత్నాలు చేయటం వల్లనే సర్వ వినాశాలు ఏర్పడతాయి కావున మానవాళి మార్గదర్శకానికి కావలసిన ఒకేఒక చిట్కా యేమిటంటే అజ్ఞాన పూరిత భావాలను నిర్మూలించడం. అనగా మానవుడు యదార్థ కృతార్థత పొందాలను కుంటే తన జీవితం యొక్క వాస్తవ ఉద్దేశ్యాన్ని విడనాడి, తప్పుదారి పట్టకుండా పూర్తి బాధ్యతా భావంతో దాన్ని స్వీకరించాలి. తనను సృష్టించిన అల్లాహ్‌పై విశ్వాసం ఉంచి ఆ విశ్వాసాన్నే తన జీవిత ప్రయాణ ప్రారంభంగా తలచి ఆయన మార్గదర్శకం ప్రకారం తన జీవన ప్రయాణం కొనసాగించాలి. ఎందుకంటే దేవుడైన అల్లాహ్ మానవాళినే కాక సర్వలోక సృష్టిరాశులను సృష్టించెను. ఆయనే సర్వలోక యదార్థయజమాని మరియు సర్వాధికారి ఆయన అతీతుడు సర్వస్తోత్రాల కర్తుడు. ఆయన అత్యంత గొప్పవినువాడు. అతి సమీపంగా నున్నవాడు ఆయనే అందరి మొరలు ఆలకించును ఆయనే ప్రభువు. దాత, సహాయకుడు. తత్వజ్ఞాని, సర్వజ్ఞాని, మనమందరం అతని పాలితులం. పోషితులం, దాసులం భానిసలం.

# " అల్లాహ్ పై విశ్వాసం" యొక్క ప్రాముఖ్యత

ఉదాహరణకు : ఒక వ్యక్తి ఎటువంటి సంకల్పం అధికారం లేకుండా అకస్మాత్తుగా ఒక అపరిచిత ప్రాంతం లేదా ఎడారికి పంపబడాడ్డు. ——————— ——————— ఆ

ప్రాంతం గురించి అతనికి బొత్తిగా తెలీదు. ఆ తర్వాత తనను ఒక గొప్ప శక్తి (దేవుడు) ఆ ప్రాంతానికి తీసుకు వచ్చేనని మరియు దేవుని తరపునుండి తనకు దారి చూపటానికై ప్రత్యేక ప్రతి నిధులు ఉన్నారని అతనికి తెలుస్తుంది. కానీ ఆ వ్యక్తి ఆ ప్రత్యేక మార్గ దర్శకులు తనకు ముక్తిమార్గము మరియు సన్మార్గం చూపవస్తే అతను వారిని గుర్తు పట్టికూడా గుర్తుపట్టనట్లు వ్యవహరిస్తూవారి ప్రాతినిధ్యాన్ని మార్గదర్శకాన్ని నిరాకరిస్తూ ప్రవర్తిస్తాడు. అంతేకాక వారితో పోట్లాటకు దిగుతాడు, వారిని నిందిస్తాడు, కానీ వారు అతను దుష్ప్రవర్తనను అతి ఓర్పుతో భరిస్తారు. అతడు వారిని తిట్టినా, నిందించినా వారు వెనుకాడక అతన్ని సన్మార్గానికి తీసుకురావాలని కృషి చేస్తూ ఉంటారు.

కాస్త గమనించండి పై పేర్కొన్న ఉదహరణ గురించి మీ అభిప్రాయమేమిటి? ఆ విషయంలో బుద్ధిగల ప్రతి వ్యక్తి వ్యక్త పర్చే అభిప్రాయమేమిటంటే: ఒక అపరిచిత అద్భుత ప్రాంతంలో చేరుకుని దిగ్భ్రమ చెందుతూ కలవరపడే వ్యక్తి మొట్టమొదట చేయ వలసినదేమిటంటే తనను అకస్మాత్తుగా ఆ ప్రాంతంలో చెర్చిన వానిని (అనగా దేవుని) వెతకాలి. అతనీలోకంలో సృష్టింపబడటానికి గల ఉద్దేశ్యం, కారణం ఏమిటో తెలుసుకోవాలి. తన మార్గదర్శకానికై వచ్చిన దైవప్రవక్తల సత్యసంధతపై వారి యదార్థ బోధనలపై విశ్వాసముండాలి. మానవునికి ఇహలోకంలో ఇదే విధానం అతి లాభకరం, సులభం మరియు వాస్తవికతాంసాకారం కాగలదు. దానికి బదులు తన ఉనికి యొక్క కారణోద్దేశాలను నిర్లక్ష్యంచేసి తనను సృష్టించిన దేవుని గురించి తెలుసుకోకుండా నిరాకరించి, తన మార్గదర్శకానికై వచ్చిన దైవ ప్రవక్తలను తిరస్కరించి మార్గ భ్రష్టత ఎన్నుకుంటే అతను నిస్సందేహంగా అజ్ఞాని మరియు బుద్ధిహీనుడు అనబడతాడు.

బుద్ధిగల ప్రతివ్యక్తి మానవ జీవితాన్ని గమనించి అనేక పాఠాలు నేర్చుకోగలడు మానవుడు మొట్టమొదట నిర్జీవమైన మట్టితో సృష్టింపబడ్డాడు. కానీ అదే మట్టిలో ఈ జీవిత శక్తులు గల సంపూర్ణ మానవుడు తయారయ్యాడు. అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా పేర్కొనెను. అల్లాహ్ నిదర్శనాల్లోని ఒక నిదర్శనమేమిటంటే ఆయన మిమ్ములను మట్టి నుండి సృష్టించాడు, తర్వాత మీరు మానవులై భూమిపై సంచరించుచున్నారు.

(రూం. 20)

మానవ సృష్టియొక్క ఈ రెండు దశల్లో ఎంత పెద్ద వ్యత్యాసం ఉందో గమనించడండి. ఒక వైపు నిర్జీవమైన మట్టి; అందుకనే శక్తి, వినేశక్తి ఉండదు. బుద్ధి, ఊహ ఉండవు. అందులో చలనశక్తి ఉండదు. అందుపెరిగే గుణం ఉండదు. అంతేకాకా ఒక జీవిలో ఉండే ఏ లక్షణం, విశేషణం కూడా అందుకానరాదు. మరొకవైపు అదే మట్టితో సృష్టింపబడిన జీవితం చలనం శక్తి కలిగిన అద్భుత ప్రాణియైన మానవుడు తన యోగ్యతతో ఈ భూగోళాన్ని చలనం మరియు జీవనంతో నింపివేశాడు, అంతే కాక నిర్జీవ మైన మట్టినుండి జీవియైన మానవుడు తయారయ్యే వరకుగల మధ్యదశలను గమనిస్తే మరింత గమనింప దగ్గ అంశాలు వ్యక్తమైతాయి. మొట్టమొదట మట్టి ఆహారంగా తయారవుతుంది. ఆ ఆహారం మానవుడు శరీరంలో ప్రవేశించిన తర్వాత దానితో ఒక నీటిచుక్క (రేతస్సు) తయారవుతుంది. ఆ రేతస్సు ఒక రక్తకణం వలె మారుతుంది. ఆ రక్త కణం ఒక మాంసపు ముద్దవలె మారుతుంది. తర్వాత ఆ మాంసపుముద్దలో ఎముకలు సృష్టించ బడతాయి. ఆ ఎముకలపై మాంసపు కవచం సృష్టింప బడుతుంది.

ఈ విధంగా తల్లి కడుపులో దశల వారిగా పరిణామం చెందే గర్భకోశం సంపూర్ణ దశకు చేరిన తరువాత అందు ప్రాణం పోయ బడుతుంది. ఆ తర్వాత ఒక ప్రత్యేక దశలో ఆ అండకోశం శిశువు రూపంలో భూమిపై కాలు పెడుతుంది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ శక్తివంతుడైన సంపూర్ణ మానవుడు తయారవుతాడు.

(మూమినూన్:12,13,14)

బుద్ధి, ఊహ గల ఏ వ్యక్తియైన సరే మానవ జీవితంలో లోని ఈ వివిధ దశల గురించి ఆలోచిస్తే అతను తప్పక అంగీకరించే వాస్తవమేమిటంటే మానవుని జీవితంలోని ఏ దశ గురించి కూడా మానవునికి స్వయం అధికారం లేదా ఇష్టానిష్టాల ప్రమేయం లేదు. కావున మానవుని మొట్టమొదటి విధి యేమిటంటే తనను సృష్టించిన తనకు రూపం ప్రసాదించిన మానవుని అధికార, ఇష్టానిష్టాల ప్రమేయం లేకుండా తన పూర్తి అధికారంతో మానవుని ఈ ప్రపంచంలో పంపిన సర్వోత్తమ శక్తివంతుడైన దేవుడిని (అల్లాహ్ ను) గురించి తెలుసు కోవాలి.

ఓ మానవుడా ! నీవు నీ కరుణామయుడైన ప్రభువు అల్లాహ్‌ను విడనాడి మార్గ భ్రష్టతలో యెలాపడినావు ? నీ ప్రభు వైన అల్లాహ్‌యే నిన్ను సృష్టించెను. నీ రూపురేఖలను సరిచేసెను. నీ శరీర అవయవాలను సక్రమ పర్చెను, మరియు తన ఇష్ట ప్రకారం నీ సృష్టిని పూర్తిచేసెను.

(ఇన్‌ఫితార్ 6,7,8)

ఈ సంపూర్ణ వివరిత యదార్థం తెలిసిన తరువాత కూడా మానవుడు 'తనను సృష్టించిన తనకు రూపురేఖలు ప్రసాదించిన

ప్రభువును ఏ విధంగా తిరస్కరించగలడు? మానవుడు తనకు తాను స్వయంగా శూన్యంనుండి ఉనికిలోకి వచ్చాడని ఆలోచించు చున్నాడు? యెటువంటి ఉనికీ లేని శూన్యం నుండియే అతని సృష్టి జరిగిందని భావించుచున్నాడా? ఈ శూన్యం అతి స్వల్పాతి స్వల్ప వస్తువును కూడా సృష్టింపజాలదనే యదార్థం మానవునికి తెలియదా? స్వయంగా మానవుడు ఏ వస్తువును కూడా సృష్టింపజాలడనే విషయం అతి విదితం. వారు సృష్టికర్త లేకుండానే సృష్టింప బడినారా లేక స్వయంగా తమను తామే సృష్టించు కున్నారా ?

(తూర్ : 35)

ఈ ప్రశ్నకు జవాబు కాదు, కాదనే వస్తుంది. కావున ఈ యదార్థాన్ని అంగీకరించక తప్పని దేమిటంటే మానవుని సృష్టి కర్తయైన దేవుడు ఉన్నాడు. ఆయనే సర్వలోక పాలక పోషకుడైన " అల్లాహ్ " ఆయన చేతిలోనే మానవుని ఉనికి, జీవితం, పుట్టుక, శరీర నిర్మాణం, రూపురేఖలు సరిదిద్దుట మొదలగు కార్యాల అధికారం ఉంది. కాబట్టి ప్రతి మానవుని విధియేమిటంటే తన సృష్టికర్తమరియు దేవుడైన అల్లాహ్‌ను కనుగొనాలి. ఆయనపై విశ్వాసముంచాలి. ఎందుకంటే మానవుని ఉనికి అల్లాహ్ యొక్క అధికారాధీనాల దయ పైనే ఆధారపడి ఉంది. కావున తన దేవుని కనుగొనటం మరియు ఆయనపై విశ్వాస ముంచటం ప్రతి మానవుని ప్రథమ కర్తవ్యం.

# "అల్లాహ్" మాత్రమే అసలు యజమాని

ప్రతి మానవుడు తన ఉనికి మరియు శరీరనిర్మాణం గురించి తప్పక ఆలోచించి చూడాలి. మానవుడు ప్రతి పనికై ఉపయోగించే కాళ్లు, పలకటానికై కదిలించే నాలుక, ఆలోచనా శక్తి కలిగి సమస్యలను పరిష్కరించే బుద్ధి, ఊహ అంతేకాక మానవుని శరీరంలోని మానవునికి పనికొచ్చే ప్రతి అంగం,. ప్రతి అవయవం; వీటిపై యజమాన్యం అధికారం ఎవరికుంది? అంతకు మించి మరింత సంక్షిప్త ప్రశ్న యేమిటంటే ; మా పూర్తి ఉనికి యెవరి అధికారాదీనాల్లో ఉంది ? మానవులైన మన మందరం యెవరి యాజమాన్యంలో ఉన్నాం?

( యూనుస్ : 31)

ఒక వస్తువు ఎవరైనా ఒకని అధికారదీనాల్లో ఉన్నదన టానికి నిదర్శన యేమిటంటే ఆ వ్యక్తి ఆ వస్తువుసు గురించి సర్వాధికారాలు కలిగి ఉంటాడు మరియు ఆ వస్తువు ఆ వ్యక్తి యొక్క ఆదేశాలకు లోబడి ఉండాలి.

ఇక ప్రతివ్యక్తి ఆలోచించవలసిన దేమిటంటే తన స్థానం ఏమిటి; తానీలోకంలో స్వయంగా తన కోరికా సంకల్పాలతో వచ్చాడా ? తన తల్లిదండ్రులను తన ఇష్ట ప్రకారం ఎన్నుకున్నాడా? తానీలోకంలో ఏ ప్రాంతాన ఏ సమయంలో జన్మిస్తాడో స్వయంగా తానే నిర్ణయించుకున్నాడా ; అలాగే అతని రూపురేఖలు శరీరగుణాలు మానసిక శక్తులు ఇవన్నీ తన ఇష్టానుసారం ఆర్జించాడా?

మానవుడు శక్తివంతమైన జీవితం గడిపిన తర్వాత క్రమంగా అతన్ని ముసలితన బలహీనత ఆవహిస్తుంది. జ్ఞాపక శక్తి బలహీన పడి జ్ఞానానికి బదులు అజ్ఞాన దశ ప్రవేశిస్తుంది. అంతేకాక ఆరోగ్యానికి బదులు అనారోగ్యం చివరకు ఈ జీవితానికి బదులు మరణాన్ని పొందవలసి వస్తుంది. అయితే ఇవన్నీ మానవుని అధికారధీనాలపైనే ఆధారపడి ఉన్నాయా ?

" అల్లాహ్ యే మిమ్ములను అతి బలహీన స్థితిలో సృష్టించెను. ఆ బలహీనత తర్వాత మీకు (యవ్వన) శక్తి ప్రసాదించెను. ఆ శక్తి తర్వాత మరల బలహీనత మరియు వృద్ధాప్యాన్నిచ్చెను. అల్లాహ్ తన ఇష్టానుసారం సృష్టించును. ఆయనే అత్యంత గొప్ప జ్ఞాని, అత్యంత శక్తివంతుడు.

(రూం : 54)

పై పేర్కొన్న విషయాలన్నీ మీ జీవితంలో జరిగే అతి ముఖ్య యదార్థాలు, కానీ వాటిలో యే ఒక్కదాని గురించి కూడా మాకు యెటువంటి అధికారాధీనాలు లేవు. ఎందుకంటే వాటిలోని యే విషయం గురించియైన సరే మాకు ఇవ్వంత కూడా శక్తి లేదు. దీంతో స్పష్టమయ్యే దేమిటంటే మానవ మాత్రుల మైన మేము మన స్వయం వ్యవహారంలో కూడా నిస్సహాయులం. అయితే మాకు మన సంతానం, బంధువుల, వంశస్థులు. సన్నిహితులు నగర సహవాసులు మరియు కూటమివారు మొదలగు వారి జీవిత వ్యవహారాలకు సంబంధించిన ఏ విషయం గురించియైనా సరే మాకు ఎటువంటి అధికారమైన ఉందా? సర్వలోక సృష్టికర్తయైన అల్లాహ్ మా కొరకు, మీ కొరకు ఇతర సర్వమానవాళి కొరకు నియమించిన ప్రాకృతిక ధర్మాల్లోని ఏ ధర్మం గురించియైనా సరే

మా తల్లి తండ్రులు, బంధువులు లేదా వంశస్థుల విషయంలో మాకు యెటువంటి అధికారమైన ఉన్నదా?

ఈ ప్రశ్నలకు జవాబు "కాదు, కాదు" అనే లభిస్తుంది. కావున మేమందరం అధికారులం, కాదు ఆధీనులం ఈ జాతులు, ఈ తెగలు, ఈ కూటములు, ఈ వర్గాలు, పాలకులు, పాలితులు అందరూ అల్లాహ్‌కు దాసులు, సేవకులు, ఆధీనులు, సర్వాధి కారాధీనాలు గల అల్లాహ్‌యేమిమ్ములను మరియు సర్వసృష్టి రాశులను తన ఇష్టానుసారం సృష్టించెను. ఆ సర్వాధికారియే మిమ్ములను ఈ ప్రపంచంలో ప్రవేశపెట్టెను. ఆయనే అందరినీ సృష్టించెను. సృష్టిరాశులకున్న గుణశక్తి విశేషణాలన్నీ ఆ ప్రభువు ప్రసాదించినవే ఏ వ్యక్తియైనా సరే పూర్తి స్పృహతో, ఆలోచనాశక్తితో తన స్థానం మరియు ఉనికి యొక్క యదార్ధత గురించి ఆలోచిస్తే అతనికి అతి విధితంగా తెలియవచ్చే, వాస్తవమేమిటంటే అతనికి స్వయంగా తన ఉనికికి సంబంధించిన ఏ విషయం గురించి కూడా ఎటువంటి అధికారమూలేదు.. ఈ యదార్థం తెలుసుకున్న తర్వాత విదితమయ్యే మరొక విషయమేమిటంటే తన అసలు ప్రభువు మరియు యజమానియైన అల్లాహ్‌ను కనుగొని అతని అదేశాజ్ఞలకు విధేయతగా ఉంటానని అంగీకరించిన తర్వాతనే అతను తన శరీరం మరియు ప్రాణం గురించి ఎటువంటి కార్యమైనా చేసే అనుమతి లభిస్తుంది.

# పవిత్ర ఖుర్ఆన్ వాక్యాల ద్వారా ఆస్తికత నిరూపణ

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొనెను. దైవప్రవక్తలు ప్రజలకు ఈ విధంగా బోధించారు. "ఏమిటీ మీకు అల్లాహ్ గురించి సందేహంగా ఉన్నాదా? ఆయనే భూమ్యాకాశాల సృష్టికర్త, ఆయన మీ పాపాలను క్షమించటానికై, మీకు నిర్ణీత సమయం వరకు వ్యవధినివ్వటానికై మిమ్ములను ఆహ్వానించుచున్నారు"

(ఇబ్రహీం : 10)

ఈ పవిత్ర వాక్యంలో అల్లాహ్ యొక్క ఉనికి నిరూపించబడింది. అనగా అల్లాహ్ తప్పక ఉన్నాడు. ఆయన ఉనికి గురించి యెటువంటి సందేహాలకూ తావులేదు. ఆయన ఉనికి గురించి సర్వలోకాల ప్రతి వస్తువు సాక్ష్యమిస్తుంది. అణువు నుండి ఆకాశం వరకు ప్రతి చిన్న పెద్ద వస్తువు అల్లాహ్ యొక్క, ఉనికిగురించి తెలుపుతుంది. ఎందుకంటే కర్త లేకుండా కార్యం కాజాలదు.

ప్రతి వ్యక్తి తన శరీర నిర్మాణం గురించి గమనించవలసిన దేమిటంటే ఈ శరీరం దేనితో తయారైనది? సర్వాంగాలు అవయవాలు ఏవిధంగా సక్రమంగా కూర్చబడినవి? ప్రపంచం లోని వైద్యులు, డాక్టర్లు, అటువంటి నిర్మాణం చేయలేని నిస్సహాయ స్థితిలోనున్నారు. కావున ఆ శరీరనిర్మాణం గావించే దేవుని ఉనికి తప్పని సరిగా ఉంది. "అల్లాహ్ యొక్క ఉనికిపై విశ్వాసం మరియు

నమ్మకం ఉంచు వారికై ఈ భూమిలో అనేక నిదర్శనాలు గలవు. స్వయంగా మీ యందు కూడా అనేక నిదర్శనాలుగలవు. మీరు చూడటలేదా?

(జారియత్ : 20,21)

అనగా మానవుని ఉనికి అల్లాహ్ ఉనికిని నిరూపిస్తుంది. స్వయంగా ఆలోచించండి మరియు గమనించండి. ఈ ప్రపంచంలో అసంఖ్యాక మానవులున్నారు. కానీ వారి రూపాలు ఆకారాలు, ముఖాలు రంగులు వేర్వేరుగా ఉన్నాయి. ఒకడు పొట్టివాడైతే మరొకడు పొడుగువాడు. ఒకడు నల్లవాడైతే మరొకడు తెల్లవాడు. ఒకని కళ్ళు చిన్నవైతే మరొకని కళ్ళు పెద్దవి. ఒకని ముఖం పసుపుపచ్చనిదైతే మరొకని ముఖం ఎర్రది. ఒకడు లావైతే మరొకడు బక్కపలచనివాడు. ఈ విధంగా ఎందరు వ్యక్తులున్నారో అన్ని విధాల రూపాలు, అన్ని విధాల రంగులు ఉన్నాయి. అలాగే ప్రతి ఒక్కని గొంతులో వ్యత్యాసం ఉంది. తల్లీ కూతుళ్ళ గొంతులో తేడా ఉండి. తండ్రి కొడుకుల గొంతులు వేర్వేరుగా ఉన్నాయి. సోదరీసోదరులు మాట్లాడే విధానం విడివిడిగా ఉంటుంది.

అందరి గొంతులు ఒకే విధంగా ఉంటే ఈ ప్రపంచంలో అనేక వినాశాలేర్పడతాయి. సజ్జన దుర్జన వ్యత్యాసం తెలియజాలదు, సజ్జనులను దుర్జనులని, సజ్జనులను అపార్థం చేసుకునే ప్రమాదం ఏర్పడుతుంది. శత్రువెవరో మిత్రుడెవరో తెలియ జాలదు, శత్రువును మిత్రుడని మిత్రుడిని శత్రువని భావించే ప్రమాదముంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను పిల్లలు తమ తల్లి తండ్రులను గుర్తు పట్టలేరు. మోసగాడు మోసంచేసి వారసత్వం చేజిక్కించుకుంటే అసలు వారసుడు మోసపోయి నష్టపోతాడు. హంతకుడు హత్యచేసి

పారిపోతే అతని రూపురేఖలు, రంగు, గొంతు, కలిగిన నిర్దోషి అనవసరంగా పట్టుబడతాడు మరిఉ రిశిక్షకు గురియవుతాడు. ఈ విధంగా అనేక వినాశాలేర్పడే ప్రమాదముంది. సర్వలోక సృష్టికర్తయైన అల్లాహ్ ఎంతటి ఉన్నతమైన తత్త్వజ్ఞానంతో సృష్టిగావించి ఈ వివిధ వ్యత్యాసాలుంచేనో గమనించండి. ఈ వ్యత్యాసమే లేకపోతే జీవితమే దుర్భరమై ఈ ప్రపంచం నాశనమై ఉండేది. కావున ఆటువంటి గొప్పయుక్తితో సృష్టించిన ప్రభువు, దేవుడు పాలకుడు, పోషకుడినే అల్లాహ్ యదార్ధాలనే అని తన పవిత్ర, గ్రంధంలో ఈ విధంగా తెలిపెను. అల్లాహ్ శక్తి యొక్క నిదర్శనాల్లోని ఒక నిదర్శనమేమిటంటే ఆయన మిమ్ములను మట్టితో సృష్టించెను. ఆ తర్వాత మీరు పరిపూర్ణ మానవులుగా తయారై జీవన యాత్ర కొనసాగించుచున్నారు. ఆయన నిదర్శనాల్లోని మరొక నిదర్శన మేమిటంటే ఆయన స్వయంగా మీ నుండి మీ జతలను సృష్టించెను. ఈ విధంగా మీకు వారి వల్ల (మీమీ భార్యలవల్ల) మనశ్శాంతి కలుగగలదు, అంతేకాక ఆయన మీ (భార్యభర్తల) మధ్య పరస్పరం ప్రేమాభిమానాలు సృష్టించెను. ఆలోచించువారికై పై విషయంలో అల్లాహ్ ఉనికిని నిరూపించే అనేక గొప్ప గొప్ప నిదర్శనాలు గలవు. ఆయన నిదర్శనాల్లోని మరొక నిదర్శనం భూమ్యాకాశాలసృష్టి మరియు మీ భాషలు, రంగుల వ్యత్యాసం ఇందుకూడా జ్ఞానవంతులు మరియు బుద్ధిమంతులకై అనేక నిదర్శనాలు గలవు. రేయింబవళ్ళలో మీరు నిద్రించటం మరియు జీవనోపాధికై కృషి చేయటం మొదలగు వాటియందు విను వారికై అనేక గొప్ప నిదర్శనాలు గలవు. అలాగే ఆయన నిదర్శనాల్లోని మరికొన్ని నిదర్శనాలేమిటంటే ఆయన మీకు ఆశ చూపిస్తూ, భయపెడుతూ పిడుగుల మెరుపు చూపుచున్నాడు,

ఆకాశం నుండి నీరు కురిపించుచున్నాడు. మరియు ఈ భూమి ఎండిన తరువాత మరల జీవింపజేయుచున్నాడు. బుద్ధిగల వారికై ఈ విషయాల్లో అల్లాహ్ ఉనికిని గురించిన అనేక నిదర్శనాలు గలవు. ఆయన నిదర్శనాల్లోని మరికొన్ని నిదర్శనా లేమిటంటే ఆయన ఆదేశానికి లోబడియే భూమ్యాకాశాలు నిలిచి ఉన్నాయి, ఆ తర్వాత మిమ్ములను పిలువగానే మీరందరూ భూమి నుండి (సమాధుల నుండి) లేచి బయటకు వస్తారు.

(రూం: 20, 21, 22, 23, 24, 25)

పై పేర్కొన్న పవిత్ర వాక్యాల్లో అల్లాహ్ తన ఉనికిని గురించి నిరూపించినదేమిటంటే అల్లాహ్ ఉన్నాడు. ఆయనే వస్తువులన్నిటినీ సృష్టించెను. వాటి నిదర్శనాల ద్వారా అల్లాహ్ యొక్క ఉనికి నిరూపితమవుతుంది. మానవుని కాలి గుర్తుల ద్వారా మానవుని ఉనికి తెలియునట్లే సృష్టి రాశులద్వారా సృష్టికర్త యొక్క ఉనికి తెలుస్తుంది.

ఒక వృత్తాంతం: ఒక వ్యక్తి ఒక పల్లెటూరి వాడినిలా ప్రశ్నించాడు. దేవుడు ఉన్నాడని నీవెలా కనుగొన్నావు? అతనిలా జవాబిచ్చాడు! ఒంటెలద్దెను చూసి ఒంటె ఉందని, కాలిగుర్తును చూసి మానవుడున్నాడని తెలియుచున్నది. కదా కావున అనేక బురుజాలు కలిగిన ఈ ఆకాశం, ఎత్తుపల్లాలతో నిండిన భూమి అత్యంత జ్ఞానవంతుడైన తమ సృష్టికర్తను (దేవుని) ఉనికిని గురించి సాక్ష్యమిచ్చుట లేదా?

ఒక ఉర్దు కవిత యొక్క భావాన్ని గమనించండి! ఈ మార్గం నుండి ఇప్పుడే ఎవరో నడిచారు. ఈ విషయాన్ని పాదం గుర్తులే తెలుపుతున్నాయి.

ప్రముఖ ఉర్దుకవి అక్బర్ అలహాబాదీగారి కవిత యొక్క భావాన్ని కూడా గమనించండి ఓ అల్లాహ్! నాకు అర్థం కావటం లేదు కానీ నా మనసులో నీపై పూర్తి విశ్వాసముంది. నిన్ను కనుగొనే విధానం ఇదేనని నాకు తెలిసిపోయింది.

ఒక వ్యక్తి అరబ్ కవియైన అబూనువాస్‌ను అల్లాహ్ ఉనికిని నిరూపించే యేదైనా ఆధారం తెలుపమని ప్రశ్నించగా అతనిలా జవాబిచ్చాడు: నేలపైగల మొక్కలను పరిశీలించుము మరియు శ్రద్ధగా గమనించుము. అలాగే ఆయన సృష్టించిన నిదర్శనాలన్నిటినీ పరిశీలించి గమనించుము. విశాలమైన కన్నులు వెన్నెలవలె యెంత అందగా ఉన్నాయోచూడుము. కడిగిన బంగారంవలె అతి అందంగానున్న యీ పూలమొగ్గలను చూడుము. అలాగే జమ్రుద్ (మరకతం) యొక్క పచ్చని శాఖలను చూడుము. ఇవన్నీ "అల్లాహ్ ఒక్కడే దేవుడని, ఆయనకెవరూ సాటి లేరని" సాక్ష్యమిస్తున్నాయి.

అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధంగా .పేర్కొనెను. మానవుడు దేనితో సృష్టింపబడినాడో గమనించిచూడాలి. అతడు వీపు మరియు ప్రక్కటెముకల మధ్య నుండి దుముకుతూ బయటకువచ్చు నీటితో (రేతస్సుతో) సృష్టింప బడినాడు.

(ఆరిఖ్: 5,6,7)

ఆ నీరు అతి స్వల్పమైనదే, కానీ దానితోనే కడుపులోని అవయవాల యంత్రం తయారైంది. ఈ అందమైన ఆకారం, ముఖం, శరీరం, నిలువు, రూపురేఖలు, కాళ్ళుచేతులు, కళ్ళు, ముక్కు, దంతాలు, గుండె, మెడ, హృదయం, మెదడు ఊపిరితిత్తులు

మొదలగునవన్నీ అదే నీటితో తయారయ్యాయి. వాటన్నిటినీ దేవుడే సృష్టించెను. ఆ దేవుడే అల్లాహ్,, ఆయన తన ఇష్టానుసారం సృష్టిగావించెను పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొనబడింది., మీరు మీతల్లులకడుపుల్లోనున్నప్పుడుఆయన తన ఇష్టానుసారం రూపురేఖలు ప్రసాదించును.

(అలి ఇమ్రాన్ : 6)

ఒకడు పొట్టిగా, మరొకడు పొడుగ్గా, ఒకడు నల్లగా మరొకడు కడు తెల్లగా ఈ విధంగా ప్రతి ఒక్కని రూపురేఖలు వేర్వేరుగా ఉండునట్లు సృష్టించెను. మీ సృష్టి దైవశక్తి కొక నిదర్శనం. స్వయంగా మీరు మీ బాహ్య మరియు అంతరంగ అవయవాలను గమనిస్తే అల్లాహ్ ఉనికిపై తప్పక విశ్వాసం కలుగుతుంది.

ఒక వ్యక్తి అలీగారినిలా ప్రశ్నించాడు: మీరు దేవుని యెలా కనుగొన్నారు. అయనిలా జవాబిచ్చారు: నా దృఢ నిశ్చయాలు వమ్ముకావటం ద్వారా నేను నా ప్రభువును కనుగొన్నాను. అనగా సర్వశక్తులను మించిన ఒక శక్తి ఉందని ఆ మహాశక్తి వంతుడైన దేవుని శక్తి ముందు ఇతర శక్తలన్నీ అతి బలహీనమైనవని, ఆయన తలచుకున్న ప్రతి కార్యం చేయగలడని, ఆయన తలచుకున్నదానికి ఎటువంటి ఎదురు, ఆటంకం ఉండజాలదని ఆయనే సర్వలోకాలకు ప్రభువైన దేవుడని ఋజువయ్యింది.

అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను : సర్వలోకాలకు దేవుడైన అల్లాహ్ తలచకోనిదే మీరు స్వయంగా యెటువంటి సంకల్పము చేయలేరు.

(తక్వీర్ : 29)

అల్లాహ్ ఉనికిని నిరూపించడానికై ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువు నిదర్శనంగా నిలుస్తుంది. ఆవగింజనుండి పర్వతం వరకు, అణువు నుండి సూర్యుని వరకు, ప్రతి వస్తువు నిరూపించేదేమిటంటే వాటిని సృష్టించిన సృష్టికర్తయైన దేవుడు తప్పక ఉన్నాడు. కావుననే ప్రపంచంలోని జాతులన్నీ తమను సృష్టించిన సృష్టికర్త ఒకడున్నాడని అంగీకరించాయి. కానీ వారు తమతమ ఊహల ప్రకారం ఆ దేవుని విగ్రహాల రూపంలో మలచుకున్నారు (ఇది సంపూర్తిగా బహు దైవారాధన మరియు పాప కార్యం) మరి కొందరు వేరే వస్తువుల్లో దేవుని పూజింప నారంభించారు. కాని యెవరు కూడా స్పష్టంగా దైవ తిరస్కారం చేయలేక పోయారు.

పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొనబడింది. ఇలా పలుకుము, ఓ అల్లాహ్! ఓ సర్వాధికారియైన దేవుడా! నీవు నీ ఇష్టానుసారం రాజ్యం ఎవరికివ్వాలను కుంటావో వారి కిస్తావు. ఎవరిని రాజ్యహీనులుగా చేయాలనుకుంటావో వారి నుండి రాజ్యాన్ని తీసుకుంటావు నీవు నీ ఇష్టమొచ్చిన వారికి గౌరవం ప్రసాదిస్తావు. నీవు ఎవరి నైతేహీనపర్చ గోరుతావో వారిని హీనపరుస్తావు. సర్వశుభాలు నీ చేతిలోనే ఉన్నాయి. నీవు సర్వాకార్యాలు చేయగల శక్తి కలిగి యున్న అధికారివి. నీవు రాత్రిని పగటియందు, పగలను రాత్రియందు, ప్రవేశింప జేయుదువు. నీవు నిర్జీవి నుండి జీవిని, జీవినుండి నిర్జీవిని తీయుదవు. నీవు నీ ఇష్టమొచ్చిన వారికి అనంతంగా, అసంఖ్యాకంగా ప్రసాదిస్తావు.

(ఆలిఇమ్రాన్ 26, 27)

నిజమే, అల్లాహ్‌యే ప్రతి వస్తువు యొక్క యజమాని అధికారి, రేయింబవళ్ళను ఆయనే సృష్టించెను. తన ఇష్టానుసారం

ఋతుకాలాల ప్రకారం వాటియందు హెచ్చుతగ్గులు చేయును. గౌరవం ప్రసాదించటం, హీన పర్చటం ఇవి రెండూ ఆయన చేతిలోనే ఉన్నాయి. కాల భ్రమణములో ఆయన అధికారమే చెల్లుతుంది. వసంత, శరదృతువులు ఆయన అనుమతితోనే ఏర్పడతాయి. ఆయనే జీవినుండి నిర్జీవిని నిర్జీవినుండి జీవిని సృష్టించెను. ఆయన పనితనాన్ని కాస్త గమనించి చూడండి ఉదాహరణకు ఒక కోడి గ్రుడ్డునే తీసుకోండి. కోడి గ్రుడ్డు ఒక భద్రమైన కోట వంటిది, అందులోగల వస్తువులు బయటకు కానరావు. దానిపై ఒక గట్టి పెంకు ఉంటుంది. దాని లోపల ఒక సున్నితమైన పొర ఉంటుంది. ఆ పొర లోపల కరిగిన వెండిని పోలిన తెల్లటి ద్రవం ఉంటుంది. దాని మధ్య కరిగిన బంగారాన్ని పోలిన ఒక పసుపు పచ్చని ద్రవం ఉంటుంది పసుపు ద్రవం తెల్లటి ద్రవంతో కలవక రెండూ విడివిడిగా ఉంటాయి. గ్రుడ్డు లోపలి వస్తువులు బయటకు రాజాలవు బయట వస్తువులు గ్రుడ్డు లోపలికి ప్రవేశింప జాలవు, అంతేకాక ఆ గ్రుడ్డు నుండి కోడిపుంజా పుడుతుందో, కోడిపెట్ట పుడుతుందో యవరికీ తెలీదు.

ఇక నెమలిని గమనించండి దాని శరీరంపై రంగు రంగుల ఈకలుంటాయి. అది కూడా గ్రుడ్డు నుండియే పుడుతుంది. ఆ గ్రుడ్డు ఎంత పనితనంతో తయారు చేయబడిందో గమనించండి. ఆ గ్రుడ్డు నిర్జీవంగా ఉంటుంది. కానీ అందునుండి అతి అందమైన, సుందర గొంతు గల నెమలి పిల్ల బయటకు వస్తుంది. అది గ్రుడ్డు లోపలి నుండియే శత్రు మిత్రుల వ్యత్యాసం తెలుసుకొని వస్తుంది. కావున అదే నెమలిపిల్ల తన శత్రువులైన పిల్లి గ్రద్ద, మొదలగు వాటిని చూసి తన తల్లి రెక్కల్లో దాక్కుంటుంది.

శత్రువు యొక్క పంజాదెబ్బ మరియు తల్లి యొక్క వాత్సల్య పూరిత రెక్కల మధ్య తేడా దానికి తెలుసు. అది గ్రుడ్డు నుండి బయటకు రాగానే తన తల్లి పిలుపును గుర్తు పడుతుంది. అలాగే భూలోకంలోనున్న తన మేత గురించి కూడా దానికి తెలుసు. కానీ అంతకు ముందు ఆ నెమలి పిల్ల తన మేతగింజలను చూడ లేదు. వాటి గురించి తెలుసుకోనూలేదు. అయినప్పటికి ఎటు వంటి బోధనాలేకుండానే తినటం, త్రాగడం దానికి స్వయంగా తెలుసు. ఇక మీరు ఆలోచించి చూడండి, ఆ గ్రుడ్డు లోపల గల పిల్లకు అవన్నీ యెవరు నేర్పారు? ఆ భద్రమైన కోట వంటి గ్రుడ్డు లోపల గల నెమలి పిల్లకు నేర్పిన వాడే అత్యంత గొప్ప జ్ఞాని మరియు మహాశక్తివంతుడైన దేవుడు, ఆయనే మనందరి సృష్టికర్త. ఆయన పవిత్ర నామమే అల్లాహ్. ఆయనే నిర్జీవి నుండి జీవిని తీయును.

(ఆలిఇమ్రాన్ : 27)

# తెనేటీగల ద్వారా ఆస్తికతా నిరూపణ

తేనెటీగల వ్యవస్థను వాటి కార్యకలాపాలను గమనించండి ఎటువంటి బుద్ధి బలం మరియు నేర్పుతో తేనెను సమకూరుస్తున్నాయో చూడండి. అవి వివిధరకాల పుష్పాల రసాన్ని పీలుస్తాయి. దానితో అతి తియ్యటి, రుచికరమైన తేనె తయారవుతుంది. అది ఒక వైపు మంచి ఆహారమేకాక మరొకవైపు మంచి మందు కూడాను. అదే రసం యొక్క ఒక భాగం విషరూపంలో తేనెటీగ శరీరంలో ఉంటుంది. దాన్నెవరైనా

బాధపెడితే అది తన కొండితో కుట్టి ఆ విషాన్ని తన శత్రువు శరీరంలో విసర్జిస్తుంది. ఇది కూడా దైవశక్తి యొక్క వింతయే. ఎందుకంటే తేనెటీగలు పుష్పాలనుండి పీల్చేరసం ఒకటే. కానీ దానితో రెండు వేర్వేరు స్వభావాలు గల వస్తువులు తయారవుతాయి. కానీ తేనెటీగ స్వయంగా తేనె, విషం తయారుచేయగలదా? చేయజాలదు. ఈవిధంగా ఒకే ఆహారముతో ఒకవైపు తేనె మరొకవైపు విషం తయారు చేయటం దేవుని శక్తికేచెల్లు. ఏ మానవుడు కూడా ఆ పనిచేయజాలడు. ఇదంతా సర్వాధికారి మరియు సర్వజ్ఞానియైన దేవునికార్యమే. ఆయనే ఆ తేనెటీగను సృష్టించెను. ఆయనే మనందరికి ప్రభువు, దేవుడు ఆయన పవిత్ర ఖుర్ఆన్ లో ఈ విధంగా పేర్కొనెను. మీ ప్రభువైన అల్లాహ్ తేనెటీగలకు ఈ విధంగా బోధించెను: కొండలయందు, వృక్షములయందు మానవులు నిర్మించే పందిళ్ళయందు మీరు తేనెతెట్టెలు నిర్మించుము ఆ తర్వాత వివిధ ఫలాల నుండి ఆహారం తినుము. మీ కొరకు సులభం చేసిన మీ ప్రభువు మార్గాల్లో పయనించుము. తేనెటీగల కడుపులనుండి వివిధ రంగులు గల పానీయం (తేనె) లభించును అందు ప్రజలకు స్వస్థతకలదు. పరిశీలించువారికై ఈవిషయంలో అనేక నిదర్శనాలు గలవు.

(నహల్ : 68, 69)

# పాలద్వారా ఆస్తికతా నిరూపణ

ఆవు, గేదె, మేక మొదలగునవి పాలిచ్చు జంతువులు వాటికి గడ్డి, చెత్త తవుడు తినిపించి ఇంట్లో పెంచుకుంటాము. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాటినుండి అతి తెల్లని రుచికరమైన, సువాసన కలిగిన పాలు పిండుతాము, ఆ పాల నుండి వెన్న కూడా లభిస్తుంది. ఆ పాలను వేడి వేయటానికై అవే జంతువుల విసర్జనా మార్గం నుండి ఇంధనం కూడ లభిస్తుంది. ఈ విధంగా పాలు మరియు పేడ ఒకే ప్రదేశంనుండి (జంతువుల కడుపు నుండి) లభిస్తాయి. కానీ పాలయందు పేడ ప్రభావం, పేడ యందు పాల ప్రభావం కొద్దిగా కూడా ఉండదు. ఒకే పాత్ర నుండి రెండు వేర్వేరు వస్తువులు తీయటం, అవి రెండూ పూర్తి విడివిడిగా పరస్పర విరుద్ధంగా తీయటం, ఏ విధంగా కాగలదు? గడ్డి రూపంలో నున్నమేత నుండి ఏ యంత్రం పాలు తయారుచేసింది? ఈ కార్యం అత్యంతశక్తివంతుడు మరియు సర్వాధికారియైన దేవుడే చేయగలడు. ఆ దేవుని పేరే అల్లాహ్ ఆయన ఉనికి గురించి యెటువంటి సందేహమూ లేదు. ఆయన పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొనెను. యదార్థమేమనగా మీ కొరకు జంతువుల యందు గొప్ప నిదర్శనం కలదు. ఆ జంతువుల కడుపులనుండి పేడ మరియు రక్తం మధ్య తయారయ్యే స్వచ్ఛమైన, త్రాగు వారికి రుచికరమైన పాలు మీకు ప్రసాదించు చున్నాము.

(నహల్ : 66)

# పక్షుల రెక్కలు మరియు ఈకల ద్వారా ఆస్తికతా నిరూపణ

పక్షులు తమ రెక్కలద్వారా ఎగురుతుంటాయి. ప్రతి రెక్కలో అనేక ఈకలుంటాయి. ఆ రెక్కల నిర్మాణాన్ని చూసిన తరువాత పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులే ఆశ్చర్యపోతుంటారు. ఆ రెక్కలను పరిశీలిస్తే దైవ ఉనికి యొక్క నిదర్శనాలు కానవస్తాయి. రెక్కల మధ్య చిన్న కర్రవంటి భాగం ఉంటుంది. క్రింది భాగం బిరుసుగా ఉంటుంది. సన్నని, దట్టమైన తోకకూడా ఉంటుంది. ఆ రెక్కల రెండువైపులా అతి మృదువైన సన్న సన్నని, ఈకలుంటాయి, వాటి నిర్మాణం ఎంత నేర్పుతో ఉందంటే వాటిపై చేత్తో పై నుండి క్రిందికి యెన్నిసార్లు యెంత గట్టిగా నిమిరినా సరే వాటి ఆకారం మారదు. ఆ ఈకలు మొదటి వలెనే ఉంటాయి. కానీ క్రిందినుండి పైకినిమిరితే వాటి ఆకారం మారిపోతుంది. ఈకలన్నీ విడివిడిగా కానవస్తాయి. పక్షుల రెక్కల యొక్క మెత్తటి లావైన శిర భాగం హృదయపు ఎముకకు అతికి ఉంటుంది. పక్షులు ఎగురునపుడు తమ రెక్కలను పూర్తిగా విప్పి ఊపుతుంటాయి. ఆ సమయాన అవి గాలిలో ఒక దుప్పటి గాలిలో తెడ్డువలె పనిచేస్తాయి. నావికుడు తెడ్డుతో నీటిని చీల్చుతూ, వెనుకకు తోస్తూ నావను నడుపునట్లే పక్షులు కూడా తమ రెక్కలతో గాలిని చీల్చుతూ, వెనుకకు తోస్తూ ఎగురుతాయి. ఎంతటి తుఫాను ఏర్పడినా సరే, పెనుగాలి వీచినాసరే, ఆపక్షుల రెక్కలు ఊడిపోవు, విరిగిపోవు, వ్యర్థంకావు. ఎందుకంటే ఆ పక్షులను సృష్టించిన సృష్టికర్తకు ఆ పక్షులు గాలిలో ఎగరవలసి ఉంటుదని ముందే

తెలుసు. కావున ఆయన అతి యుక్తితో అవసరానుసారం ఆ రెక్కలను సృష్టించి ఆ పక్షులకు ఎగిరే విధానం నేర్పెను. ఇంతటి సంపూర్ణయుక్తితో సృష్టించిన ఆ సృష్టికర్తయే దేవుడు ఆయనే అల్లాహ్, పై విషయాలన్నీ ఆయన ఉనికిని నిరూపించుచున్నాయి. ఆయన పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొనెను. ఈ భూమిపై నడిచే జంతువులు, తమ రెక్కలతో ఎగిరే పక్షులు, అవన్నీ మీ వంటి సృష్టిరాశులే. (మిమ్మలను వాటిని అల్లాహ్‌యే సృష్టించెను). (అన్ ఆం : 38)

అల్లాహ్ ఈ విధంగా కూడా పేర్కొనెను. ఆకాశంలో పక్షులు యే విధంగా తమ రెక్కలను విప్పుతున్నాయో, తర్వాత ఎలా ముడుచుకుంటున్నాయో వారుచూచుటలేదా? అవి క్రింద పడకుండా ఆపువాడు అత్యంత దయామయుడైనా అల్లాహ్ ఒకడే ఆయన ప్రతి వస్తువును చూచుచున్నాడు. (ముల్క్ : 19)

## చీమ ద్వారా ఆస్తికతా నిరూపణ

చీమ అతి చిన్న ప్రాణుల్లో ఒకటి దాన్ని చూసి గొప్పగొప్ప, శాస్త్రజ్ఞులే ఆశ్చర్యపడుతుంటారు. తల, మెడ, దవడలు, కళ్ళు, చెవులు, ముక్కు, కడుపు, వీపు, జీర్ణాశయం మొదలగు అవయవాలు .పెద్దపెద్ద జంతువులకున్నట్లే చీమ యొక్క అతి చిన్న శరీరంలోకూడా ఉన్నాయి. దాని కొన్ని అవయవాలు యెంత చిన్నవంటే భూతద్దం లేకుండా అవి కానరావు. దాని కాళ్ళ అతి అందంగా, సన్నగా, దృఢంగా, ఉంటాయి. వాటి తోనే అతి వేగంగా

నడుస్తుంది. చెట్లు, గోడలపైన ఎక్కుతుంది. అది తన నడకలో అతి చురుకైనది. తినే వస్తువులను, ప్రత్యేకంగా తీపి పదార్థాలను వాసన ద్వారా దూరంనుండియే పసిగడుతుంది. ఆ వస్తువు యెక్కడున్నాసరే దాని వద్దకు చేరుకుంటుంది. త్వరగా పాడు గాని, నిలువ ఉండే వస్తువులను ఉదాహరణకు గోధుమలు, ధాన్యం మొదలగువాటిని తన పుట్టలో చేరవేసి భద్రపరుస్తుంది. దాని శక్తియెంతటిదంటే తన పరిమాణం కంటే నాల్గైదు రెట్లు యెక్కువ పరిమాణం గల బరువును లాక్కుని వెళుతుంది. దాన్ని నోట పట్టుకుని ఎక్కుతుంది. దిగుతుంది. దాని శ్రమ యెటువంటి దంటే ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా శ్రమిస్తూ తన పని తాను చేస్తూ ఉంటుంది. దాని ధైర్యం యెంతటిదంటే దానికి ఎంత పనిఉన్నా సరే విసుగు, అలసట ఉండవు. దాని బుద్ధిబలం యెటువంటిదంటే వేసవి కాలంలో కృషి చేసి ఆహారాన్ని సమకూర్చుకుని శీతాకాలంలో హాయిగా కూర్చుని తింటుంది. ఈ చిన్న ప్రాణి యెక్కమరొక యుక్తిని గమనించండి. వర్షాకాలంలో, తడినేలలో ధాన్యపు గింజలనుండి మొక్కలు మొలుస్తాయని చీమకు తెలుసు. కావున తాను సమకూర్చుకున్న ధాన్యపుగింజలు మొలవకుండా ముందు జాగ్రత్తగా వాటిని రెండుగా విరిచి భద్రపరుస్తుంది. ఇక మా ప్రశ్నయేమిటంటే ఆ చీమ యొక్క శరీరం, అవయవాలు కీళ్ళు, ఇవన్నీ స్వయంగా వాటికవే తయారయ్యాయని బుద్ధిగల వ్యక్తీయెవరైనా పలుకగలడా? ఆ చీమయొక్క శ్రమ, చురుకుదనం, పనితనం, యుక్తి, కృషిచేయు అలవాటు, విరామం, విసుగు లేని పని మొదలుగనవన్నీ స్వయంగానే వచ్చాయా? కాదు,కాదు, కాదు, ఆ చీమను సృష్టించిన సర్వాధికారి మరియు యుక్తి పరుడైన దేవుడే అవన్నీ ప్రసాదించెను. చిన్న

చీమ యందుకూడా దేవుని శక్తి యుక్తి కానవస్తుంది. ఆ దేవుడే అల్లాహ్, పవిత్ర ఖుర్ఆన్‌లో చీమ పేరుతో ఒక అధ్యాయం కూడా ఉంది. అందు అల్లాహ్ ఈ విధంగా పేర్కొనెను ఒక చీమ ఇతర చీమలను ఈ విధంగా హెచ్చరించెను, ఓ చీమలు! వెంటనే మీ పుట్టల్లో దూరిపొండి. ఈ దారినుండి దైవప్రవక్త సులైమాన్ మరియు ఆయన సైనికులు వెళ్ళుచున్నారు. వారు తెలియకుండా మిమ్ములను తమ కాళ్ళతో నలిపి వేయకుండా జాగ్రత్త పడండి. (నమల్ : 18)

ఆ చిన్న ప్రాణిని అటువంటి ప్రత్యేకగుణాలతో సృష్టించిన అల్లాహ్ అతి శక్తివంతుడు, యుక్తిపరుడు, అల్లాహ్ తప్ప వేరే సృష్టి కర్త యెవరైనా ఉన్నారా? లేరు, లేరు, లేరు, అల్లాహ్‌యే దాన్ని సృష్టించెను. అల్లాహ్ తప్ప వేరే యెవరూ దాన్ని సృష్టించలేరు. దాన్ని సృష్టించటం అటుంచండి. దాని కన్ను పగిలితే, లేదా కొండెం విరిగితే దాన్ని సరిచేయడం యెవరికీ చేతకాదు. దాన్ని సృష్టించటం యెలా అసాధ్యమో దాని అవయవాలు సరిచేయటం కూడా అలాగే అసాధ్యం.

మీరు దైవ ఉనికిని తిరస్కరించలేరు. ప్రతి వస్తువు యొక్క ఉనికి దైవ ఉనికిని నిరూపిస్తుంది నిరాకరించటం స్వయంగా తన ఉనికిని నిరాకరించటానికి సమానం. ఉదాహరణకు సర్వలోకాలు సూర్యుని ఎండవల్ల యేర్పడే ఛాయవంటివి. సూర్యుడుంటేనే ఛాయ ఉంటుంది. సూర్యుడే లేకపోతే ఛాయకూడా ఉండదు. అలాగే సూర్యుడుంటేనే ఎండ వుంటుంది. ఎండ ఉంటే సూర్యుడున్నాడన్న మాట, సూర్యుడే లేకపోతే ఎండకూడా ఉండదు. అలాగే సృష్టికర్త లేకపోతే సృష్టిరాశులుకూడా ఉండవు.

సృష్టిరాశులున్నాయి కాబట్టి సృష్టికర్త ఉన్నాడని బుజవవుతుంది.

*(గమనిక : ఈ వ్యాసంలోని పెక్కు ఉదాహరణలు మౌలానా అబ్దున్సలాం బస్తవీ గారి పుస్తకం "ఇస్లామీఖుల్ బాల్" మొదటి భాగం నుండి స్వీకరించబడినవి. అల్లాహ్ ఆయనకు స్వర్గం ప్రసాదించుగాక! ఆమీన్!)*

## ఆస్తికత గురించి ప్రముఖ శాస్త్రజ్ఞుల సాక్ష్యాలు

**1.ప్రముఖ జీవ శాస్త్రజుడు అల్‌బర్ట్ మెకంబిన్ వెంచెస్టర్ యొక్క సాక్ష్యం :**

రహదారుల కిరువైపులా మొలిచే గడ్డినే ఉదాహరణగా తీసుకుందాం. మానవుడు తయారుచేసిన అతిగొప్ప ఆధునిక యంత్రాంగంకూడా దానికి సరితూగజాలదు. ఈ గడ్డి ఒక గొప్ప అద్భుతమైన యంత్రాంగం వంటిది. అది ఇతరుల జోక్యం లేకుండా రేయింబవళ్ళు నిర్విరామంగా వేలకొలది రసాయనిక, భౌతిక అద్భుత కార్యాలను వ్యక్తపరుస్తుంది. ఈ ప్రాణం గల వింత యంత్రాంగం ఎచ్చటనుండి వచ్చింది? (దేవుడైనా అల్లాహ్‌యే దాన్ని సృష్టించెను. కావున దేవుని ఉనికిని అంగీకరించక తప్పదు)

**2. ప్రముఖ రసాయనిక శాస్త్రజ్ఞుడు ఎడ్మండ్ కార్ల్ కాంన్ ఫేల్డ్ యొక్క సాక్ష్యం :**

ఎవరైనా సరే ఒక పరమాణువు నిర్మాణాన్ని శాస్త్రీయపరంగా

పరిశీలించి దాని ప్రతి చర్యను గమనిస్తే అది ఒక గొప్ప మహోన్నత యుక్తిపరుడు మరియు సర్వలోక సృష్టి కర్తయైన దేవునిచేత సృష్టించబడినదని విశ్వసించగలడు.

జంతువుల శారీరక వ్యవస్థలో ఉండే ఉపజ, రసాయనిక వింతకార్యాలు మానవునికి పూర్తిగా అర్థం కాజాలవు.

మానవులచేత తయారయ్యే మామూలు యంత్రాలకు కూడా తయారుచేసేవాడు ఎవరైనా ఒకడుంటాడు. అటు వంటప్పుడు ఈ మామూలు యంత్రాలకంటే పదివేలరెట్లు ఎక్కువ అద్భుతమైన శారీరక యంత్రాలు తమకు తామే స్వయంగా తయారై యెలా పరిణామం చెందగలవు?

ప్రతి జంతువు, ప్రతి మానవుడు అత్యంత అద్భుతమైన యంత్రాలు అంతేకాక వాటి ప్రతి భాగం ఒక అద్భుతయంత్రం వంటిది.

3. ప్రముఖ శారీరక శాస్త్రజ్ఞుడు మార్లిన్ బిక్స్‌క్రిడర్ యొక్క సాక్ష్యం:

నేనొక భౌతిక శాస్త్రజ్ఞుడు కావటంవల్ల నన్ను అత్యధికంగా ప్రభావితం చేసిన విషయాలు జంతువులు మానవుల శరీర సున్నిత నిర్మాణం మరియు అతిక్లిష్టమైన సక్రమ సృష్టి. జంతువులు మానవుల శరీర భాగాల్లోని ఏ ఒక్క భాగానైనా సరే సృష్టించటం లేదా నిర్మించటం ప్రపంచంలోని అత్యంత గొప్ప శాస్త్రజ్ఞులకు కూడా అసాధ్యం.

ఆ తర్వాత ఈ శాస్త్రజ్ఞుడు రెండు అవయవాలను ఉదాహరణగా పేర్కొంటూ మెదడు గురించి మెదడు యంత్రాంగం నిర్వహించే కార్యాలు అసఖ్యాకం. ఈ మెదడే సర్వాయవాలను చలింపజేస్తుంది. చలింపజేయటమేకాక వాటిని పూర్తిగా అదుపులో ఉంచుతుంది. అంతేగాక హృదయ స్పందన మరియు ఉచ్ఛ్వాస నిశ్వాసలు కూడా దాని ఆధీనంలోనే ఉంటాయి. జ్ఞాపకశక్తి కొద్దిగా కదిపితే చాలు అవన్నీ కనులముందు గోచరిస్తాయి. ఈ మెదడు అతి క్లిష్టమైన సమస్యలను యెలా పరిష్కరిస్తుందో, కోరికలు, చలనాలు, మనశ్శాంతి మొదలగు ప్రత్యేకతలు సామర్ధ్యాలు దానికెలా లభించాయో యెవరైన ప్రాకృతిక ధర్మాధారంగా జవాబివ్వగలడా? అంతేకాక సౌందర్యాలపట్ల సంతసించటం, అందచందాలను చూచి ఆనందించటం కానరాని మనోభావాలు ఉదాహరణకు ప్రేమ, స్వావలంబనం, వ్యక్తిత్వ ప్రగతి మొదలగునవన్నీ ఆ చిన్న శరీర భాగం యొక్క వింతకార్యాలే, కానీ యెవరైనా సరే ఈ వింత శక్తుల స్వాభావిక కారణం చూపటం అటుంచి భౌద్ధిక కారణం చూపగలడా?

ఒక్క మెదడేకాదు, ముక్కు, చెవులు, నాలుక, కళ్ళు మొదలగు వివిధ అవయవాలను పరిశీలిస్తే అవన్నీ అతి అద్భుతమైన యంత్రాలని అర్ధమవుతాయి.

సయ్యద్ హామీద్ అలీగారు ఈ విధంగా పేర్కొన్నారు. ఈ చిన్న చిన్న యంత్రాలన్నీ కలిసి ఒక పెద్ద అద్భుత యంత్రం అనేక కార్యాలు నిర్వహించే విధంగా తయారవుతుంది. అదే అతి అద్భుతమైన, అనేక కార్యాలు చేయగల జంతు లేదా మానవ శారీరక యంత్రం.

కొద్ది ఆలోచన తోడనే మన జీవితం ఒక వింత యంత్రమని అర్ధమవుతుంది. ఈ నిర్జీవ కణాల్లో జీవం యెలా వచ్చింది అదసలెలా ఉంటుంది. అనే విషయాలను యెవరూ కనుగొనలేదు. కనుగొనలేరు. దీని గురించే ఆ శారీరక శాస్త్రజ్ఞుడు ఈ విధంగా తెలిపాడు. శారీరక వ్యవస్థ యొక్క అసంఖ్యాక వింతలు మరియు విశేషాలు అటుంచండి. స్వయంగా ఈ జీవితమే ఒక గొప్ప రహస్యం వంటిది. ఒక చిక్కు సమస్యవంటిదైన జీవితాన్ని గురంచి పరిష్కరించటం గొప్పగొప్ప శాస్త్రజ్ఞులకు కూడా చేతకాకపోయింది. ఇక ఉదయించే ప్రశ్న యేమిటంటే ఈ చిన్న చిన్న అసంఖ్యాక అద్భుత కణాలను తల్లి గర్భంలో పెంచి వివిధ సామర్ధ్యాలు గల శరీర నిర్మాణంలో మలచిన దెవరు?

జీవితం యొక్క ఈ గొప్ప ప్రత్యేకతలతో పాటు అనేక స్వాభావిక యంత్ర ప్రత్యేకతలుకూడా ఉన్నాయి. మానవులు అత్యంత అభివృద్ధిచెందిన అత్యాయధునిక యంత్రాలు తయారు చేయగలిగారు. గానీ శారీరక యంత్రాన్ని పోలిన యంత్రం ఒక్కటికూడా తయారుచేయలేక పోయారు, ఇక ముందుకూడా చేయలేరు..

మరొక ప్రత్యేకత యేమిటంటే ఈసహజ సిద్ధ యంత్రాలు తమకు అనువైన మరియు తమకు కావలసిన వస్తువులను ఆకర్షించి స్వీకరిస్తాయి. అంతేకాక తమ లోపలి పనికిరాని వస్తువులను, అవసరాన్ని మించిన వస్తువులను వెలుపలికి విసర్జిస్తూ ఉంటాయి. ఈ స్వీకార విసర్జనా కార్యాలు యెంత ఆశ్చర్యకరమైన వంటే, ఆసహజ సిద్ధ యంత్రాలు తప్ప మానవ నిర్మిత యంత్రాలు ఆ

పని యెనాడు చేయజాలవు.

మరొక ప్రత్యేకత యేమిటంటే అసహజ సిద్ధియంత్రాల అంతరంగిక వ్యవస్థలో శత్రు పదార్థాలతో పోరాడే అసాధారణ సామర్థ్యం ఉంటుంది.

మార్టిన్ బిక్స్ ఈ ప్రత్యేకత గురించి ఇలా తెలిపాడు: మానవ శరీరంపై రోగాలు తమ ప్రభావం చూపుతున్నప్పుడు రక్తంలో రోగ నిరోధక కణాలు జనించి శరీరవ్యవస్థను రోగాల బారినుండి రక్షిస్తాయి. అలాగే వివిధ రోగాలను ఎదుర్కొనే వివిధ కణాలు విడివిడిగా ఉంటాయి.

మరొక ముఖ్య ప్రత్యేకత యేమనగా ఈఅసహజసిద్ధయంత్రాలు తమను పోలిన అనేక సహజ సిద్ధ యంత్రాలకు జన్మనిస్తాయి. ఉదాహరణకు ప్రతి వృక్షం తన జీవిత కాలంలో అసంఖ్యాక బీజాలనిస్తుంది. ఆ బీజాలను నాటి మొలవనిస్తే ప్రతి బీజంనుండి ఒక వృక్షం మొలుస్తుంది. మరల యీ వృక్షాలు మొదటి వృక్షాలవలెనె అసంక్యాక బీజాలనిస్తాయి. యీ కార్యక్రమం యీ విధంగా కొనసాగుతూనే ఉంటుంది. అలాగే మానవుని రేతస్సులో అసంఖ్యాక సూక్ష్మాంగ జీవులుంటాయి. వాటిలోని ప్రతి ఒక్క సూక్ష్మాంగజీవి తన వ్యతిరేక లింగానికి చెందిన సూక్ష్మాంగ జీవితో కలసి మానవ శరీరంగా రూపొందే సామర్థ్యం కలిగి ఉంటుంది. మరల ఆ వ్యక్తియందు అదే విధమైన అసంఖ్యాక సూక్ష్మజీవులుంటాయి. అవి కూడా తమ వ్యతిరేకలింగ సూక్ష్మజీవులతో కలసి మానవ శరీరంగా రూపొందే సామర్థ్యం కలిగి ఉంటుంది. యీ కార్యక్రమం ఈ విధంగా కొనసాగుతూనే

ఉంటుంది. ఇలా మొక్కలు, జంతువులు మరియు మానవుల జననం యొక్క వింతపరంపర కొనసాగుతూ అందులోని ప్రతి ఒక్కటి తన ప్రత్యేకతను నిలుపుకుంటూ తన విశిష్ట ప్రత్యేకతల్లో ఒక ప్రత్యేక ఉనికిని కలిగి ఉంటుంది. ఒకే ఉనికి కలిగిన సంతానాన్ని ఉత్పత్తిచేసే యీ సంతానోత్పత్తి పరంపరాయంత్రం పనికిమాలినదని కూడా చెప్పజాలము.

పూర్తి సృష్టిలో యీ సంతానోత్పత్తి మూల స్థానం కలిగి ఉంది. అయితే ఇదంతా స్వయంగా దానికదే జరుగుతుందా? ఒక మామూలు యంత్రమే దాని కదే స్వయంగా తయారు కాజాలనపుడు అతి వింతయైన మరియు తనంతటతాను పని చేయు యీ గొప్పయంత్రాంగం తనకు తానే యెలా తయారు కాగలదు?ఇదంతా యెలాగో అచించితంగా జరిగిపోయిందనిచెప్పి తప్పించుకోవడానికి వీల్లేదు ఎందుకంటే ఇది ఒకటి లేకరెండు యంత్రాల విషయంకాదు. అసంఖ్యాకమైన మరియు లెక్క లేనన్ని రకాలుగలయంత్రాల విషయం. అంతేకాక ఇది కొద్దిసేపటి విషయంకాదు కోట్లాదికోట్ల సంవత్సరాల సంతానోత్పత్తి పరంపర అయితే అదంతా అచించితంగా తనకుతానే జరిగిపోతున్నాదా? శాస్త్రజ్ఞులు పరిశోదన ప్రకారం ఓ మామూలు అణువు కూడా స్వయంగా ఉనికిలోకి రావటం బుద్ధికి వ్యతిరేకం మరియు అత్యంత అసాధ్యం, కావున ఈ దీర్ఘకాల సంతానోత్పత్తి మరియు సృష్టి పరంపర అనుకోని విధంగా తనకు తానుగా జరిగిపోవటం బుద్ధికి, ప్రకృతి ధర్మానికి రెంటికీ విరుద్ధం.

కొందరి పనికిమాలిన అభిప్రాయమేటంటే ఇదంతా ప్రకృతి

ధర్మం (నేచర్)తో జరుగుతుంది. కానీ వారిని మేము ప్రశ్నించే దేమిటంటే మీరు పేర్కొనే ఆ ప్రకృతి యొక్క వాస్తవికత యేమిటి? అది మూల పదార్థాలకు అతీతమైనవై ఉంటే అదేమిటి? మీరు ప్రకృతిని విశ్వసించక తప్పనపుడు ఆ ప్రకృతి ధర్మాలపై అధికారం కలిగిఉన్న దేవునిపై ఎందుకు విశ్వాసముంచరు? అంతేకాక దాని యర్థం స్థూల పదార్థమేనయితే దానికి నేచర్ అని పేరు పెట్టి ఇతరులను మోసగించటమెందుకు? ఆ పనులన్నీ స్థూల పదార్థం యొక్క వింతలని స్పష్టంగా పలుకవచ్చుకదా! కానీ జీవం మరియు ఇంద్రియ జ్ఞానం లేని స్థూల పదార్థం (నేచర్) స్వయంగానే అసంఖ్యాక నియమాలు నియమించి వాటిని తన కర్తవ్యంగా నిర్ణయించుకుందని బుద్ధి గల వ్యక్తి యెవరైనా నమ్మగలడా? అంతేకాక జ్ఞానము, సంకల్పం, స్వయం కార్యం, ఇంద్రియశక్తిలేని స్థూల పదార్థం (నేచర్) తనకు తానుగానే అనేక రకరకాల వింత స్వయంకార్యయంత్రాలుగా రూపొందిందా? సృష్టిలోని ప్రతి యంత్రం సంపూర్ణగుణం, సంపూర్ణ జ్ఞానం మరియు సంపూర్ణ పథకం కలిగి ఉంది కదా, ఇటువంటి యంత్రాలు నిర్జీవ నేచర్‌తోనే ఉనికి లోకొచ్చాయా?

యదార్థమేమిటంటే అత్యంత గొప్పజ్ఞాని, యుక్తి పరుడు మరియు సర్వాధికారియైన సృష్టికర్త అల్లాహ్ సర్వవస్తువులను తన జ్ఞానం మరియు శక్తితో సృష్టించి తన ఇష్ట ప్రకారం ప్రతి వస్తువుకు ఒక ప్రత్యేక ఉనికి మరియు విశిష్టతలు ప్రసాదించెనని విశ్వసించక తప్పదు. సృష్టి పరంపరా కారణానికి ఇది తప్ప వేరే సమాధానంలేదు.

మీరు సర్వసృష్టిరాశుల ఉనికిని అంగీకరించనట్లే ఆ సృష్టి రాశుల సృష్టించిన సృష్టికర్తయైన దేవుని ఉనికిని అంగీకరించక తప్పదు. తూరుపు దేశాల గొప్ప తత్వవేత్త మరియు మహాకవియైన డాక్టర్ ఇక్బాల్ ఈ యదార్థన్నే తన కవితల్లో పేర్కొన్నారు. వాటిలోని ఒకదాని భావాన్ని గమనించండి, దేవుని ఉనికిని అంగీకరించటం నీ అభిప్రాయానికి విరుద్ధమైతే (అసగా దేవుని ఉనికి లేకపోతే నీ ఉనికి యెలా ఉండగలదు.)

దేవుని శక్తి, అధికారం, యుక్తి ప్రదర్శిస్తూ అందచందాలతో కూడి ఉన్న ఈ సృష్టి పరంపర యొక్క ప్రతి అంశాన్ని చూసి తనకుతానుగా ఈ పదాలు నోటినుండి వెలువడుతుంటాయి. మహోన్నత, సర్వసుందర సృష్టి కర్తయైన అల్లాహ్ అతి పవిత్రుడు.

لغة التلغو

إدارة أوقاف

ع عبدالعزيز الراجحي

# الدعوة إلى الإيمان

# « معرفة الخالق »

## بلغة التلغو

طبع على نفقة

إدارة أوقاف صالح عبدالعزيز الراجحي

غفر الله له ولوالديه ولذريته ولجميع المسلمين